

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు

వరద ముంచింది.. నేతలు మరిచారు..!

వరద ముంచింది..సర్వం కోల్పోయారు. చెరువులు, కాలువలు, నదుల గట్లు తెగాయి. రాత్రికి రాత్రే ఇళ్లపై పడి సర్వం కోల్పోయేలా చేశాయి. పెన్నా పరివాహక ప్రాంతంలో సుమారు 18 గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కోట్ల రూపాయలు వరి పొలాలు, రొయ్యల గుంటలు, చేపల చెరువులు, దెబ్బతిన్నాయి. 2021 నవంబర్‌లో జిల్లాలో వరద భీభత్సం జరిగింది. ఇంత జరిగినా ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇప్పటి వరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. రైతులకు అందాల్సిన పరిహారం అందలేదు. ఇసుక మేటలు వేసిన భూములు ఇప్పటికి కుదుటపడలేదు. కేవలం రెండు వేలు చేతుల్లో పెట్టి చేతులు దులుపుకున్నారు. పెన్నా పోర్లుకట్టలు, చెరువులకు శాశ్వత పనులు చేయకపోవడంతో ప్రస్తుతం కురుస్తోన్న, రానున్న వరదలకు జనం భయపడిపోతున్నారు.

- శాశ్వత పనులకు నిధులు కొరత
- ఏడాది నుంచి నిరీక్షణ..!
- తూతూ మంత్రంగా పనులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆదుకోవాల్సిన ప్రభుత్వం రిక్త హస్తాలు అందిస్తోంది. గతేడాది నవంబర్‌లో జిల్లాలో భారీ వర్షాలు వచ్చాయి. జిల్లా వ్యాపితంగా నష్టం జరిగినా భారీ నష్టం మాత్రం పెన్నా పరివాహక ప్రాంతాల్లోనే జరిగింది. కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఆత్మకూరు, సంగం, టిపి గూడూరు, ఇందుకూరుపేట, మండలాల్లోని సుమారు 18 గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయి. మూడు రోజులు ఇళ్లలోనే గడిపారు. పెన్నా పోర్లుకట్ట తెగడంతో పోతిరెడ్డిపాళెం మునిగిపోయింది. గంగవరం చెరువు తెగి కోవూరు గ్రామాన్ని ముంచింది. దామరమడుగు చెరువు తెగి పాటూరు, మిగనల్లు, గ్రామాలు మునిగి ప్రజలు సర్వం కోల్పోయారు. ఇందుకూరుపేట మండలంలోని అనేక గ్రామాలు మూడు రోజుల కనీసం మంచినీరు దొరకలేదు. గంగపట్నం, ఇతర గ్రామాల్లో పెద్ద ఎత్తున పెన్నాకు గండిపడి ఇసుక మేటలు వేశాయి. సుమారు 20 వేల ఎకరాల భూమిలో ఇసుక మేటలు వేశాయి. మరో 20 వేల ఎకరాల్లో రొయ్యల గుంటలు కొట్టుకు పోయాయి. వందల కోట్లు నష్టపోయారు. పెన్నా చరిత్రలో ఇంతటి నష్టం ఈ ప్రాంత ప్రజలు చూడలేదు. నగరంలోని వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డి కాలనీ, పడుగుపాడు, ప్రాంతాలు నీటిలో మునిగి పోయాయి. ప్రభుత్వం సరిగా స్పందించకపోయినా సిపిఎం , ఇతర ప్రజా సంఘాలు వారం రోజుల పాటు అక్కడ ప్రజలు భోజనం, మంచినీరు అందించారు. అప్పట్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నెల్లూరు రూరల్, నెల్లూరు నగరంలోని జనార్ధన్‌రరెడ్డి, భగత్ సింగ్ కాలనీల్లో పర్యటించారు. ఆదుకుంటామని హామీ ఇచ్చారు. టిడిపి నేత చంద్రబాబునాయుడు ఈ ప్రాంతాల్లో పర్యటించారు.

ఇటీవల పోతిరెడ్డిపాలెం వద్ద పెన్నా పొర్లు కట్ట కోతకు గురైన దృశ్యం

గత ఏడాది వరదలకు దెబ్బతిన్న కోవూరు

ఏడాది నుంచి నిరీక్షణ..!

గతేడాది నవంబర్‌లో జరిగిన వరద బీభత్సానికి ఏడాది ముగిసింది. ప్రభుత్వం బాధితులకు రెండు వేలు చేతిలో పెట్టి మెదలకుండా ఉంది. ఇళ్లు కూలిపోయిన బాధితులకు రూ.95 వేలు ఇస్తామని, సాకులు చూపించి అత్యధిక మందికి ఏగనామం పెట్టారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని చెప్పారు. హెక్టారుకు రూ.12,500 ఇసుక మేటలు తీసుకోడానికి ఇస్తామని ప్రకటించారు. ఇందులో రాజకీయ కోణంలో పంపిణీ జరిగింది. అధికారపార్టీకి చెందిన రైతులకు తప్ప రైతులందరికీ పరిహారం ఇవ్వలేదు. గంగపట్నం గ్రామంలో రొయ్యల రైతులు, వరి రైతులకు ఇప్పటికీ పరిహారం అందలేదు. భూముల్లో ఇసుక మేటలు తీసుకోడానికి అనేక ఆటంకాలు సృష్టించారు. రైతులు భారీగా ఖర్చుచేసిన భూముల్లోని ఇసుక మేటలు తొలగించుకున్నారు. ఇప్పటికీ అక్కడ రైతులు కుదుట పడలేదు. పోతిరెడ్డిపాళెం, కోవూరు, గంగవరం, మినగల్లు, దామరమడుగు, ప్రాంతాల్లో దెబ్బతిన్న చెరువులకు ఇప్పటికీ శాశ్వత పనులు నిర్వహించలేదు. కేవలం గ్రావెల్ తోలి సరిపెట్టారు. పెన్నా పొర్లు కట్టలు తెగిపోయాయి. ఇక్కడ కేవలం ఎర్రమట్టి తోలారు. శాశ్వత పనులకు నిధులు రాలేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు మళ్లీ వర్షాలు కురుస్తున్నాయి సోమశిలకు భారీగా నీరు చేరుతోంది. పెన్నాలో నీరు వస్తుంది. వర్షాలు ఇలాగే వస్తే మళ్లీ వరద ముప్పు ఉందని ఆ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. గతేడాది వచ్చిన వరదలు మళ్లీవస్తే గతంలో జరిగిన నష్టమే మళ్లీ చూడాల్సి వస్తుంది. గతంలో దెబ్బతిన్న రైతులు ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి శాశ్వత పనులు చేయాలని ఆ ప్రాంత ప్రజలు, రైతులు కోరుతున్నారు.

ఒవెల్ -14 యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ -ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక పొదలకూరు రోడ్డు ప్రాంతంలోని ఓవెల్-14 స్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లను వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని, ఆ పాఠశాలలో ఐదో తరగతి వరకు విద్యార్థులు యాజమాన్యానికి చెల్లించిన ఫీజుమొత్తాన్ని వెనక్కు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టర్ ఎదుట ఓవెల్ స్కూల్లో చోటు చేసుకున్న ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని, పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలంటూ ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాలు సంయుక్తంగా ఆందోళన నిర్వహించాయి. ఆందోళన అనంతరం డిఆర్ఒకు, డిఇఒకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఒవెల్-14 స్కూల్లో బాలికపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆ పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒవెల్-14 స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బీపీ నరసింహ ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్ని, అశ్విన్, నరేంద్ర, అజయ్, జగదీష్, గణేష్ వంశీ పాల్గొన్నారు.

చేపల వేలం పేరుతో

గిరిజనుల పొట్టకొట్టొద్దు

ప్రజాశక్తి -పొదలకూరు :చేపల వేలం కారణంగా గిరిజనుల (చల్లా యానాదులు) పొట్టకొట్టొద్దని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెసి పెంచలయ్య పేర్కొన్నారు. రాపూరు మండలంలోని కండలేరు జలాశయంలో యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గిరిజనులు సోమవారం జలదీక్ష చేపట్టారు. అనాదిగా స్థానిక సొసైటీ ద్వారా తాము చేపలు పట్టుకుం టున్నామని,ప్రభుత్వం జలాశయంలోని చేపలను పట్టు కునేం దుకు తాజాగా వేలం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వేలం వేస్తే చేపల వేట హక్కు ఎవరో ఒకరికే దక్కుతుందన్నారు. చేపల వేటే ఉపాధిగా ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న తమకు ఉపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం వేలం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, చేపల వేట స్థానిక సొసైటీకే అప్పగించాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న 80 శాతం మంది గిరిజనులు కండలేరులో చేపల వేటే ప్రధాన వత్తిగా జీవిస్తున్నారని కే.సి. పెంచలయ్య తెలిపారు.

జల దీక్ష చేస్తున్న నాయకులు

పవనన్న ధాటికి

జగనన్నలో భయం మొదలైంది..

ప్రజాశక్తి -నెల్లూరు :నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 189వ రోజున 42వ డివిజన్ కోటమిట్ట పార్క్ వీధి ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో విపరీ తమైన అరాచకాలు, ఆగడాలు చేస్తున్న రాజకీయ పార్టీ ఏదైనా ఉందా అంటే అది వైసిపి మాత్రమే అన్నారు. ప్రజల స్వేచ్ఛను హరించేలా అధికారంలో ఉన్న ఆ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు, విధ్వంసాలు మితిమీరి పోయాయన్నారు. రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాసిన పార్టీ, పోలీసులు, బ్యూరోక్రాట్ల మితిమీరిన పోకడలతో రాష్ట్ర పరిపాల నను నడుపుతూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అపహాస్యం చేసిన పార్టీ వైసిపి అని దుయ్యబట్టారు. అటువంటి వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేడు జనసేన పార్టీని రౌడీ సేన అంటూ అభివర్ణించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి సమస్యపై ప్రజలకు అండగా నిలబడుతూ ధీటుగా పోరాడుతున్న పవనన్నని చూస్తుంటే జగనన్నలో భయం మొదలైందని, అభద్రతాభావంలో నుండి పుట్టుకొచ్చిన పదాలే ఆయన నోటి నుంచి వెలువడ్డాయని కేతంరెడ్డి తెలిపారు.

మాట్లాడుతున్న కేతంరెడ్డి

ఉత్సాహంగా వనభోజనాలు

పొదలకూరు : పవిత్రమైన కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కారించుకొని పట్టణంలోని అమరావతి స్కూల్ ఆవరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం కార్తిక వన భోజనాలు నిర్వహించారు. ప్రత్యేక శివలింగాన్ని ఏర్పాటు చేసి దీపం పెట్టి పూజలు చేశారు. అనంతరం వనభోజనాలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ కె.సురేష్ సందేశమిచ్చారు.

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

పొదలకూరు : జిల్లా డివిఇఒగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మధుబాబును జిల్లా కాంటాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డివిఇఒ మధుబాబు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థుల విద్యాభివద్ధికి ప్రతి ఒక్కరు కషి చేయాలని లెక్చరర్స్‌కు సూచించారు. జిల్లా కాంటాక్ట్ లెక్చరర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు పి. రమేష్, జనరల్ సెక్రెటరీ ఎస్.. రాములు, నాయకులు టీ.వీ. నారాయణ, ప్రవీణ్ కుమార్, సుబ్రహ్మణ్యం, జనార్ధన్, దొరబాబు, సుధాకర్, బాలగురవయ్య, పెంచలయ్య పాల్గొన్నారు.

మధుబాబును కలిసిన అధ్యాపకులు

సముద్రంలో అలల ఉధృతి

తోటపల్లిగూడూరు :అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో చోటు చేసుకున్న మార్పు వల్ల బంగాళాఖాతంలో అలలు ఉవెత్తున ఎగిసి పడుతున్నాయి. మండలంలోని కోడూరు, కాటేపల్లి సముద్ర తీరాల్లో అలల ఉధృతి అధికంగా కనిపి స్తోంది.

ఘనంగా కళ్యాణం

ప్రజాశక్తి -ఉలవపాడు :మండలంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, కొండపనాయుడు, సన్నెబోయిన గోవిందరాజు, పేర్ల వెంకటేశ్వర్లు, నాయకులు రాచగర్ల శివ, తొట్టెంపూడి మాల్యాద్రి, ఓగుబోయిన యానాది, గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సున్నా వడ్డీ రాయితీ నిధులు మంజూరు

గుడ్లూరు : మండల పరిధిలో రబీ 2020-21 పంట సీజన్‌లో లక్ష లోపు పంట రుణాన్ని తీసికొని సకాలంలో చెల్లించిన సుమారు 692 రైతులకు రూ. 11 లక్షల 52 వేల 146 వడ్డీ రాయితీ ,డాక్టర్ వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు గుడ్లూరు మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఈ నెల 29 తారీఖున ముఖ్య మంత్రి వర్యులు లాంచనంగా ప్రారంభిస్తారని తెలిపారు. అర్హత ఉండి లబ్ది చేకూరే జాబితాలో లేని రైతులు ఎవరైనా ఉంటే వారు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు.

తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

ఆస్తికోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను నిరాశ్రయులను చేసే కుటుంబసభ్యులపై, రక్తసంబంధీకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి సిహెచ్ విజయరావు హెచ్చరించారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 'స్పందన' వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 62 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా పోలీసు అధికారులతో స్పందన పెండింగ్ ఫిర్యాధులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీసు సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు పోలీస్‌స్టేషన్‌లో నమోదై ఉన్న హత్య, దోపిడీ, మర్డర్ ఫర్ గెయిన్, గ్రేవ్ ప్రాపర్టీ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. పోలీసు స్టేషన్లకు సమస్యలతో వచ్చిన ప్రజలతో వినయంగా, అంకిత భావం, సేవా దక్పథం కలిగి ఉండాలని సూచన చేశారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా నర్సాపురం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్ గా నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్, మత్స్య శాఖ అధికారులు హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్స్యకారుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మత్స్యకారులకు సంపూర్ణంగా అందజేస్తున్నామన్నారు. మత్స్యశాఖ ఏడి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 21 మంది మత్స్యకారులకు బోట్లు, వలలు, మోటారు ఇంజన్లు అందించామని చెప్పారు. జువ్వలదిన్నెలో చేపట్టిన ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి కావచ్చిందని, దీని ద్వారా 6వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఆక్వా రైతులకు లైసెన్స్ లను జాయింట్ కలెక్టర్ అందించారు. మత్స్యశాఖ ఏడి శ్రీనివాసులు, ఆక్వా రైతులు, మత్స్యకార సంఘ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో సమస్యాత్మకంగా మారిన పందుల బెడదను నివారించడానికి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, జనావాసాల మధ్య వాటి సంచారాన్ని పూర్తిగా అరికట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ముందుగా డయల్ యువర్ కమిషనర్ ద్వారా 12 ఫిర్యాదులను అందుకున్నారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు. డస్ట్ బిన్ ల నిర్మూలనతో అన్ని డివిజనుల్లో పశువులు, కుక్కలు, పందులకు ఆవాసం ఏర్పడకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన పశువులు, పందుల ఏరివేతను స్పెషల్ డ్రైవ్ ల ద్వారా ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పారిశుద్ధ్య నిర్వహణను పటిష్ఠంగా నిర్వహిస్తామని కమిషనర్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తి, అమ్మకం, వాడకం తదితర అంశాలపై దష్టి సారించి, నిబంధనలను కఠినంగా అమలుచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పాదక సంబంధిత వాణిజ్య కేంద్రాలపై దాడులు నిర్వహించి జరిమానాలు విధించాలని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించిన గడువు దాటినప్పటికీ పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగాల్లో స్పందన ఫిర్యాదులు ఇంకా పెండింగులో ఉన్నాయని, సూచించిన గడువులోపు పరిష్కరించాలని కమిషనర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. స్పందనలో అన్ని విభాగాల అధికారులు ఒకే వేదికలో అందుబాటులో ఉంటారు కావున సమస్యల పరిష్కారం సులభతరం అవుతోందని, అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యల పరిష్కారం పొందాలని కమిషనర్ సూచించారు. స్పందన వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, ఎమ్.హెచ్.ఓ డాక్టర్ వెంకట రమణ, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరబిందో యాజమాన్యం సహకారంతో

వాహనాలు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా పోలీసులకు కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి 6 బొలెరో వాహనాలను ఎస్‌పి సిహెచ్ విజయరావుకు అందజేశారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో కందుకూరు ఎంఎల్ఎ అరబిందో యాజమాన్యం సహకారంతో ఆరు వాహనాలను పోలీసు శాఖకు అందజేస్తున్నామన్నారు. కందుకూరు ఎంఎల్ఎ, అరబిందో యాజమాన్యం సంయుక్తంగా పోలీసు శాఖకు సహాయ సహకారాలు అందించినందుకు ఎస్‌పి కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్ఎ మానుగుంట మహీ ధర్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు చేరువగా రేయింబవళ్ళు జిల్లా పోలీసులు చేస్తున్న సేవకు తనవంతు సహకారం చేయుటకు అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రజలను, అందరు నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ, సఖ్యత కలిగిన, కలుపుగోలుగా ఉన్న ఎస్‌పి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. తన పరిధిలో పోలీసుల అవసరాల నిమిత్తం తన వంతు ఏదో చిన్నిపాటి సహకారం అందజేస్తామన్నారు.అనంతరం అరబిందో యాజమాన్య ప్రతినిధి మాట్లాడుతూ పోలీసు శాఖకు తమవంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధమేనన్నారు. కందుకూరు ఎంఎల్ఎ చూపిన ఔదార్యానికి అడిషనల్ యస్.పి.(అడ్మిన్), అడిషనల్ యస్.పి.(క్రైమ్స్), అడిషనల్ యస్.పి.(ఏఎస్‌పి) జిల్లా పోలీసు అధికారులు కతజ్ఞతలు తెలిపారు.

వాహనాలు అందజేస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

సైకత లింగేశ్వరునికి పూజలు

ప్రజాశక్తి -నెల్లూరు :కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా పినాకిని స్విమ్మర్స్ అసోసియేషన్ పెన్నా నదిలోని సైకత లింగేశ్వరునికి విశేష పూజలు నిర్వహించింది. అసోసియేషన్ అధ్యక్షులు మోపూరు పెంచలయ్య మాట్లాడుతూ చందనం, కుంకుమ, పాలు, పెరుగు, విభూది, తేనె, కొబ్బరినీళ్లు వంటి పంచామతాలతో అభిషేకాలు నిర్వహించి నైవైద్యాలు సమర్పిం చినట్లు నిర్వహించినట్లు తెలిపారు. ప్రసాదం పంపిణీ చేశారు. బి కష్ణారెడ్డి, నాగరాజు, చొక్కలింగం, ధనుంజయ, చంద్ర, రాష్ట్ర ముది రాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహ, వెంకటేశ్వర్లు, ఎల్ గోపి, డి మురళి పాల్గొన్నారు.

పొదలకూరు : మండలంలోని శివాలయాలు కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగాకిటకిట లాడాయి. భక్తులు ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో దీపారాధనలు చేశారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

నెల్లూరు : ప్రజల నుంచి వచ్చిన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మానాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలు ఆయన స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకటనారాయణమ్మ, డిఆర్డిఏ పిడి కె. సాంబశివారెడ్డి, తెలుగు గంగ ప్రత్యేక కలెక్టర్ ఎంవి సుధాకర్, డిపిఓ ఎం.ధనలక్ష్మి, జెడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, గహనిర్మాణ సంస్థ, మెప్మా, ఏపీఎంఐపి పిడి లు నాగరాజు, రవీంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల కేసులో

నిందితులను కఠినంగా శిక్షించాలి

నెల్లూరు : స్థానిక పొదలకూరు రోడ్డు ప్రాంతంలోని ఓవెల్ 14 స్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి సంబంధించిన వివరాలు అందజేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి జెఎసి కోరింది. ఈనెల 9వ తేదీన నగరంలోని ఒవెల్ 14 స్కూల్లో జరిగిన ఘటనపై సోమవారం మంగళగిరిలోని మహిళా చైర్ పర్సన్ కార్యాలయంలో చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ను కలిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఎపి విద్యార్థి జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆదిత్య సాయి నవ్యాంధ్ర విద్యార్థి జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి లీలామోహన్ లో మాట్లాడుతూ 4వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిలో ఎఫ్ఐఆర్లో చేర్చబడిన ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్‌ను ఇంకా అరెస్టు చేయలేదన్నారు. కరస్పాండెంట్ వేణు పేరుని ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదన్నారు. భాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పాల్సిందిగా చైర్పర్సన్ కు తెలిపారు. నిందితులను వెంటనే అరెస్టు చేసే విధంగా మీరు చొరవ చూపాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన చైర్పర్సన్ వెంటనే రిపోర్ట్ని తెప్పించుకొని భాదిత విద్యార్దని కుంటుంబానికి న్యాయం చేస్తామని హామినిచ్చారు.



వాసిరెడ్డి పద్మకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పౌరహక్కుల సంఘం ఆందోళన

నెల్లూరు : క్షణికమైన ఆవేశానికి గురై నేరాలకు పాల్పడి సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలపట్ల అధికారులు అత్యంత కర్కశం వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారులు కల్పించుకొని ఖైదీలకు న్యాయం చేయాలని పౌరహక్కుల సంఘం, ఖైదీల కుటుంబసభ్యుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ ఎదుట పౌరహక్కుల సంఘం, ఖైదీల కుటుంబసభ్యుల సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఖైదీల కుటుంబ సభ్యుల సంక్షేమ సమితి అధ్యక్షురాలు కవిత మాట్లాడారు. గతంలో జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఓ అధికారి ఖైదీలను మానసికంగా వేదింపులకు గురిచేయడమే కాకుండా లైగింకంగా వేధించడం హేయమన్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఖైదీ టి. వెంకటేశ్వర్లుపై జైలు అధికారులు అమానుషంగా ప్రవర్తించి చిత్రహింసలకు గురిచేశారన్నారు. దీనిపై త్వరలో సిబిసిఐడి విచారణ చేపట్టనున్నారన్నారు. ఈ విచారణలో ఖైదీలు సాక్ష్యం చెప్పకుండా ఉండేందుకు ఖైదీలను బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఖైదీలకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఏపిసిఎల్‌సి నేతలు గురుస్వామి, కేశవులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ కోటంరెడ్డి ఆత్మీయ సమావేశం

నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని 35వ డివిజన్ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తిచేసుకున్న సందర్భంగా 35వ డివిజన్, నీలగిరి సంగం వైసిపి నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సోమవారం వైసిపి కార్యాకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించి వారితో మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డికి మాట్లాడుతూ ఎప్పుడు ఏ సమస్య వచ్చినా రూరల్ కార్యాలయం స్పందిస్తుం దన్నారు. కార్యక్రమం అనంతరం వైసిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బందితో కలిసి అల్పాహార విందు చేశారు. నగర అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర రావు, 35వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వాసంతి, డివిజన్ అధ్యక్షులు యాకసిరి శరత్ చంద్ర, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు గ్రంథాలయ శాఖలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వాసు, సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు, గ్రంథాలయానికి శాశ్వత భవనానికి విశేష కృషి చేసిన కె.వి. శేషారెడ్డి తెలుగు భారతి సేవా సమితి గౌరవ అధ్యక్షులు ఎస్.వి.రమణయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులతో దోర్నాథుల సుబ్బమ్మ రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ సభ్యత్వాన్ని పొందాలని సూచించారు. అనంతరం కె వి శేషరెడ్డికి సన్మానం చేశారు. తదుపరి జూనియర్ కళాశాల విద్యార్థులకు మేధా స్కూల్ బెస్ట్ ఎలిమెంటరీ స్కూల్ విజేతలైన విద్యార్థులకు బహుమతులుగా వ్యక్తిత్వ వికాసం, ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్, పుస్తకాలను ముఖ్య అతిథులు అందజేశారు. గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారని గ్రంథాలయ శాఖ ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు తెలియజేశారు. కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ తనూజ, బిడిసి నిర్వాహకులు వెంకటకృష్ణయ్య, ప్రసాద్ రావు, తెలుగు భారతి సేవాసమితి గౌరవ సభ్యులు గోవింద్‌రెడ్డి, యానాది రెడ్డి, టి సి వి సుబ్బయ్య, ఒ సుబ్రహ్మణ్యం, ఎస్ వి చలమయ్య, నారాయణ రావు, కొల్లా వెంకటేశ్వర్లు రావు, రాఘవేంద్రరావు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉదయగిరి శ్రీనివాసులు

రైల్వే భూమి పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంటలోని రైల్వే పరిసరాలను అభివృద్ధి చేసేలా భూ పరిశీలన చేశామని ఎన్.ఎఫ్.ఐ.ఆర్. న్యూఢిల్లీ ప్రతినిధులు ఉదయగిరి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్.సి.ఆర్.ఇ.ఎస్ యూనియన్ జాతీయ కార్యదర్శి ఆదేశాల మేరకు బిట్రగుంటకు వచ్చి బిట్రగుంటలోని రైల్వేకు సంబంధించిన పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విజయవాడ డివిజనల్ అసిస్టెంట్ కార్యదర్శి శ్రీనివాసులు, బిట్రగుంట బ్రాంచ్ కార్యదర్శి రాజశేఖర్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిఐ నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేస్తున్న బిఎస్‌పి నాయకులు

గరికపాటిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బిఎస్‌పి అధినేత్రి మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గరికిపాటి నరసింహారావుపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బి.ఎస్.పి. నియోజకవర్గం అధ్యక్షుడు నందా ఓబులేసు డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు సిఐ నాగేశ్వరరావుకి ఆత్మకూరు బిఎస్‌పి నియోజకవర్గ నాయకులు గరికపాటి నరసింహారావుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఇటీవల కాలంలో గరికపాటి నరసింహారావు బి.ఎస్.పి. అధినేత మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దళితులను కించపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గరికపాటి నరసింహారావుపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఫిర్యాదు చేసిన వారిలో బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నుపల్లి రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షులు శ్యామ్, ప్రకాష్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌కు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి-సంగం

మండలంలోని దువ్వూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాటికొండ మోహన్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. హైదరాబాదులోని సుందరయ్య కళా నిలయంలో ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వారు వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారికి పురస్కారాలు అందించారు. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య, తెలంగాణ హైకోర్టు జడ్జి ఎస్ నంద, జాతీయ వినియోగదారుల మండలి అధ్యక్షులు, ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులైన మందాడి కృష్ణారెడ్డి, కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు ఎస్‌పి భారతి, తదితరుల నుండి ఈ అవార్డు పొందారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మోహన్ పొందడంపై పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

అధికారులతో ఎంపిపి సమీక్ష

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పాతాలపల్లి గ్రామసచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై మండలాధికారులతో ఎంపిపి సంపూర్ణమ్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఓబుల్ రెడ్డి సచివాలయం పరిధిలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని వివరించగా, తహశీల్దార్ రమణారావు కల్పించుకొని రెండు నెలల్లో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అర్హత కల్గిన వారికి పెన్షన్‌లు, ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలు గ్రామ సచివాలయం ముందుడేందుకు అధికారులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఇ, మండల వ్యవసాయ అధికారి, గ్రామ సర్పంచులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

నిరసన చేపడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరులోని పొదలకూరు రోడ్డు సమీపంలో ఓవెల్ -14 స్కూల్లో చిన్నారి విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన ఆస్కూల్ పిఆర్ఒ బ్రహ్మయ్యను వెంటనే అరెస్టు చేయాలంటూ సోమవారం ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణ కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన ర్యాలీలో ఆత్మకూరు మండలం ఎస్ఎఫ్ఐ, ఆవాజ్, ఐద్వా, కెవిపిఎస్, డివైఎఫ్ఐకు సంబంధించిన ప్రజా సంఘాల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ ఘటనకు కోరుకున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభం, శుభం తెలియని చిన్నారి పిల్లలపై లైంగిక దాడులను పాల్పడే ఇటువంటి దుర్మార్గులను వెంటనే శిక్షించాలని లేకుంటే తాము మరింత నిరసనను తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఆవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, పి.యస్దాని, ఐద్వా మండల నాయకురాలు గుల్జార్ బేగం, ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ, ఎస్ పద్మ, సుమతి, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-సంగం : నెల్లూరులోని ఓవెల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన చేపట్టారు. ఓ విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన సంఘటనలో ఓవెల్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్ జయవర్ధన్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పవన్ కుమార్, కార్యదర్శి గణేష్, పెంచలయ్య, ఐజాక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : తొమ్మిది సంవత్సరాల విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన సంఘటనలో నెల్లూరు రూరల్ పరిధిలోని ఓవెల్ 14 స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ డిమాండ్ చేశారు. సోమవారం బుచ్చిరెడ్డిపాలెం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని సంఘటన జరిగి ఇప్పటికి పది రోజులుగా వస్తున్న యజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. వెంటనే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులు చెల్లించిన ఫీజులు వెంటనే వాపస్ చేయాలి, విద్యార్థులు కోరిన పాఠశాలలో వారికి అడ్మిషన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు షేక్ షానవాజ్, రేవంత్, శ్రీధర్, జై కష్ణ, ఉమా శంకర్, నితీష్, వంశీ, పవన్ కుమార్, షణ్ముఖ పాల్గొన్నారు.

కోవూరులో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన

వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలి

ఆర్‌డిఒకు ఎపి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల వినతి

ప్రజాశక్తి - కావలి

వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ ఎపి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు సోమవారం కావలి ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మికసంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ వ్యవసాయరంగం రోజురోజుకూ సంక్షోభంలోకి పోతున్నదన్నారు. రైతుల వద్దనున్న వ్యవసాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివాళా తీయించి, కార్పొరేట్లకు అప్పజెప్పే విధానాలను అనుసరిస్తున్నారని విమర్శించారు. ఈ పద్ధతి పేదలకు, వ్యవసాయ కూలీలకు తీవ్రనష్టమని కావలి ఆర్‌డిఒ ద్వారా ప్రభుత్వాలకు తెలియజేస్తున్నామన్నారు. రైతుల వద్దనున్న వ్యవసాయాన్ని కాపాడుకునేందుకు ప్రభుత్వాలు తగుచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటల మద్దతు ధనరలకు చట్టబద్ధత కల్పించాలన్నారు. వ్యవసాయ మీటర్లకు మీటర్లు పెట్టరాదన్నారు. ఎరువులు, పురుగు మందులకు పెంచిన ధరలను తక్షణం తగ్గించాలన్నారు. పెట్రోలు, డీజిలు, ట్రాక్టర్ స్పేర్‌పార్టులు, వ్యవసాయ పనిముట్ల ధరలు తగ్గించాలన్నారు. రైతుల వద్ద పండిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. గత సంవత్సరం సి.ఎం.ఆర్. ద్వారా తోలిన ధాన్యానికి లారీల బాడుగలు, ఎత్తుడు, దించుడు హమాలీల కూలి డబ్బులు తక్షణం ఇప్పించాలన్నారు. ఉపాధి హామీ పనులను పటిష్ఠంగా గ్రామాలలోనూ, పట్టణాలలోనూ అమలు జరపాలన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జి.ఒ.ను గ్రామసీమల్లో అమలు పరచాలన్నారు. రైతులకు రుణమాఫీ చేయాలని మాల్యాద్రి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎ.పి. రైతుసంఘం మండలకమిటీ సభ్యులు ఉప్పు ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.సీతారామయ్య, ఎం.రాధాకృష్ణలు పాల్గొన్నారు.


ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న రైతు, వ్యవసాయ కార్మికులు

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు

టిడిపి విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-కలిగిరి

రానున్న ఎంఎల్‌సి, అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుండి నూతనోత్సాహంతో ముందుకు పయనించాలని టిడిపి నేతలకు ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆయన నియోజకవర్గం స్థాయిలో పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఒక్క పార్టీ ఆధ్వర్యంలోనే జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రజలకు సుభిక్షమైన పరిపాలన అందుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అరాచక పాలనను ప్రజలు గమనిస్తూ ఉన్నారన్నారు. శాంతియుతమైన ప్రజారంజక పరిపాలన గతంలో టిడిపి హయాంలో నడిచిందన్నారు. ఎంఎల్‌సి ఎన్నికలకు ఓట్ల నమోదు, నూతన పార్టీ సభ్యత్వాలను విశేషంగా జరిపించడం అభినందనీయమని, పలువురిని బొల్లినేని రామారావు అభినందించారు. సమావేశంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పి.చెంచలబాబు యాదవ్, ఎస్‌సిసెల్ నేత కాకి ప్రసాద్, ఉదయగిరి మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు, బొల్లినేని వెంకటసుబ్బయ్య, గొంగటి రఘునాథరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కోడూరు నాగిరెడ్డి, గూడా నరసారెడ్డి, మండల కన్వీనర్ బుజ్జి కిష్టారెడ్డి, స్వర్ణ కొండయ్య, బొగ్గవర వేణు, చంద్రమౌళి, చీమల తాతయ్య, పూసల వెంగప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌పి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన ఘటిఖ సిద్ధేశ్వరంలో నెల్లూరు అడిషనల్ ఎస్‌పి డి.హిమావతి కార్తీక మాసంలోని చివరి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి అభిషేకాలు, పూజలు నిర్వహించి ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శించుకున్నారు. కాశీనాయన ఆలయం వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో సిఐ వి.గిరిబాబు, ఎస్ఐ కె.కిషోర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథం కలిగుండాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్

విద్యార్థులు, వాలంటీర్లు చదువుతోపాటు సమాజంలో సామాజిక దృక్పథం కలిగి ఉండాలని జిల్లా నెహ్రూ యువకేంద్ర యూత్ ఆఫీసర్ ఎ.మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో వాలంటీర్ ఎన్‌రోల్‌మెంట్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని జిల్లా నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి అధ్యక్షతన ఆత్మకూరు పట్టణంలోని ఎస్ఆర్‌జె డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వాగాల శ్రీహరి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి , పిడి సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఒక్కరికీ సహాయపడే విధి విధానాలను కలిగి ప్రభుత్వం అమలుపరిచే అనేక ప్రభుత్వ సహాయ సహకారాలను ప్రజలకు అందించే విధంగా యూత్ పని చేయాలన్నారు. అలాగే తుఫాను సైక్లోన్ వచ్చినప్పుడు ఆయా పరిధిలో ప్రజలకు సహాయ సహకారాలు సంబంధిత అధికారులతో కలిసి వాలంటీర్స్ వ్యవస్థ మెరుగుపడే విధంగా పనిచేయాలని తెలియజేశారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో యువత ఎక్కువగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో వంటి ఆటలను ప్రస్తుతం యువత మరిచిపోయి అనేక చెడు వ్యసనాలకు అలవాట్లకు బానిసలుగా మారుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ గేమ్స్ స్పోర్ట్స్ కార్యక్రమాలలో నెహ్రూ యువ కేంద్రం తరపున యూత్ క్లబ్‌లో ద్వారా తాము జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో వాలంటీర్లు కచ్చితంగా పాల్గొని మంచి భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని యువతకు తెలియజేశారు. ప్రోగ్రాంలో వారంటీర్లు యువత సుమారు 60 మంది విద్యార్థులు హాజరయ్యారు.

మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

మొండి బకాయిలు రికవరీ చేయాలి

ప్రజాశక్తి-సీతారామపురం

పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించకుండా మిగిలిపోయిన మొండి బకాయిలను వేగవంతంగా రికవరీ చేయాలని డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బిడబ్ల్యు. సుధాకర్ రావు ఆదేశించారు. సోమవారం మండలంలోని 20 గ్రామ సంఘాల లోని ఒబి విఒఎలు, 4 క్లస్టర్‌లోని సిసిలతో స్థానిక కార్యాలయంలో మండల సమైక్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ అజెండాలోని ముఖ్యమైన పొదుపులు, సభ్యత్వ రుసుము, సిఐఎఫ్, ఉన్నతి, స్త్రీ నిధి, విఓఆర్ఎఫ్, జగనన్న తోడు, విఆర్ఎఫ్, ఎంకెఎస్‌పి, బ్యాంకు లింకేజీ, ఓడిలపై చర్చించారు. అదేవిధంగా పిడి ఆదేశాల ప్రకారం ప్రతి బుధవారం రికవరీ డేగా నిర్వహించాలని అందులో భాగంగా ప్రతి సిసి లక్ష రూపాయలు, ప్రతి విఒఎ రూ.20 వేల నుంచి 25 వేల వరకు రికవరీ లక్ష్యంగా నిర్ణయించామన్నారు. మొండి బకాయిల రికవరీలో మండలాన్ని ప్రగతిలో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీసీలు హబీబ్, మరియమ్మ, బాల గురవారెడ్డి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుధాకర్‌రావు


ఇస్కపల్లి తరంలో ఎగసిపడుతున్న అలలు

తీరంలో విజృంభిస్తున్న అలలు

- వణికిస్తున్న చలిగాలులు

ప్రజాశక్తి-అల్లూరు

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండంతో ఇస్కపల్లి తీరంలో అలలు విజృంభిస్తున్నాయి. సముద్రంలో కెరటాలు తీవ్రంగా ఎగసి పడుతుండడంతో సముద్రం కసురుపై ఉందని మత్స్యకారులు తెలియజేస్తున్నారు. తుఫాన్‌తో ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభావంతో పెను ప్రమాదం పొంచి ఉందని అధికారులు తెలుపుతున్నారు. అంతేకాకుండా పలు జాగ్రత్తలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఉన్నట్టుండి వాతావరణంలో పెను మార్పులు సంభవించడంతో ప్రజలు భీతిల్లుతున్నారు. మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో తుఫాన్ తాకిడితో వ్యవసాయ రైతులు దిగాలు చెందుతున్నారు. తీవ్రంగా చలిగాలులు వీస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో ప్రజానీకం భయం గుప్పెట్లో జీవనం గడుపుతున్నారు. గత రెండు నెలల నుండి అధిక భారీ వర్షాలు కురిసిన క్రమంలో ఈ చలితో వయోవృద్ధులు, చేసేందుకు ఏం పనులు లేక పేద ప్రజలు నానా దుర్భర స్థితి అనుభవించారు. వీస్తున్న చలిగాలులతో బయటకు రాలేక చంటి పిల్లలు, వయోవృద్ధులు గజగజవణుకుతున్నారు. బయటకు రావాలంటేనే ప్రజానీకం హడలుతున్నారు. నెల్లూరు-కావలి మధ్య తీరం దాటే పరిస్థితి ఏర్పడడంతో భయాందోళనలో కాలం గడుపుతున్నారు. ముందస్తు హెచ్చరికలతో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా బోట్లు, వలలను ఒడ్డుకు చేర్చుకున్నారు.

మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

పాడిపంటలతో రైతులు బాగుండాలి

ప్రజాశక్తి-కొడవలూరు

కార్తీక మాసం చివరి సోమవారం పర్వదినాన గండవరం ఉదయకళేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోవూరు నియోజకవర్గ రైతాంగానికి ప్రజలకు మేలు జరగాలని పంటలు బాగా పండాలని ఉదయ కాళేశ్వరి స్వామి వారిని కోరారు. కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక మాసం చివరిదినం కావడంతో భక్తులు వేకువజామునే లేచి స్వామి వారిని దర్శించు కున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమ రేంద్ర రెడ్డి, చెముకుల చైతన్య కష్ణ, నాశం ప్రసాదు, చెముకుల వెంకయ్య పాల్గొన్నారు.



ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు డివిజన్ పరిధిలోని రిటైర్డ్ ఉద్యోగులకు సోమవారం ఉచితంగా కంటి అద్దాలు ఆత్మకూరు యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో అందించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వారి ఆధ్వర్యంలో ఆగస్టు నెల 13న పట్టణంలోని ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం పని విధానం గురించి చర్చించారు. డిసెంబర్ 17వ తేదీన విశ్రాంత ఉద్యోగుల సంఘ ఆవిర్భావ దినోత్సవం జరుగుతుందని ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అందరూ రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మణి ప్రసాద్, సుధాకర్ రావు, రామ్మూర్తి, షేక్ ఇబ్రహీం, అన్నం మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల గడపగడపకు మన ప్రభుత్వం

మేనిఫెస్టోను అందజేస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-అల్లూరు

వైసిపి ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విషం చిమ్ముతున్నారని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని గుడివాని గుంట, మారుతి కాలనీ తదితర కాలనీలలో గడపగడప కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో జగన్మోహన్‌రెడ్డిపై అలాగే ప్రవేశ పెడుతున్న పథకాలపై విమర్శలు గుప్పించారని దుయ్యబట్టారు. 40 సంవత్సరాలు అనుభవం ఉన్న ఆయన అధికారంలోకి రాలేరని కుప్పంలో ఎంఎల్‌ఎగా గెలిపించాలని ఇదే చివరి అవకాశం అంటూ ప్రజలను కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అంతమైందని జోస్యం చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న అనేక పథకాలతో ప్రజలు సంతప్తికరంగా ఉన్నారని తెలియజేశారు. ఆయనతోపాటు మండల వైసిపి ప్రధాన కార్యదర్శి సామంతుల సురేష్‌రెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, కోడూరు సాధక్ కుమార్ రెడ్డి, కరేటి దైవదానం, దాసరి పోలయ్య, డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, ఎంపిడిఒ శ్రీదేవి, ఆర్ఐ సుధీర్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని వావిళ్ల, చౌకచర్ల, తుమ్మగుంట పంచాయతీల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో పర్యటించినప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం ఎస్‌టి కాలనీకి చెందిన మనికల వెంకటేశ్వర్లు ఇంటి బేస్‌మట్టం కోసం రూ.20 వేలు, వావిళ్ల గ్రామానికి చెందిన వాలంటరీ అన్నవరపు శిరీషకు ఇంటి బేస్ మట్టం కోసం రూ.20 వేలు అదే గ్రామానికి చెందిన నిమ్మ సుబ్బరామయ్యా అనారోగ్యంలో బాధపడుతూ ఉండటంతో ఆసుపత్రి చికిత్స నిమిత్తం రూ.10 వేలు నలపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మొత్తం రూ.50 వేల ఆర్థిక సాయాన్ని చౌకచర్ల గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్క కుటుంబానికి అందజేయడంలో వాలంటరీ సచివాలయ వ్యవస్థ చాలా బాగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, కొండూరు వెంకటసుబ్బారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-ఆత్మకూర అర్బన్

ఆత్మకూరు పట్టణానికి చెందిన "చల్లా వెంకమ్మ" మొదటి వర్ధంతి సందర్భంగా వెంకట్రావుపల్లి గిరిజనకాలనీలో నివాసముంటున్న గిరిజనులకు వారి కుటుంబ సభ్యులు "ఐక్యఫౌండేషన్" ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో కె.వి.శేషారెడ్డి మాట్లాడుతూ వెంకమ్మ జ్ఞాపకార్థంగా ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం ఐక్యఫౌండేషన్ రాష్ట్ర డైరెక్టర్ పయ్యావుల మారుతినాయుడు మాట్లాడుతూ వెంకమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో సుమారు 130 మందికి పైగా భోజనం అందజేశామన్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, పెంచలయ్య, కార్తీక్, లోకేష్, ప్రకాశం, ఖాజామస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని బీరంగుంట సచివాలయంలో సోమవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ కెజియ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆ వ్యాధి సోకిన వారిని అంటరానివారుగా చూడటం సబబు కాదన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వివరించారు.

జగనన్న గోరుముద్ద పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్ గోరుముద్దను రుచి చూసి సంతప్తికరంగా ఉందన్నారు. ఈ సోమవారం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూ మెనూని ప్రవేశపెట్టామని విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టా మన్నారు. మరుసటి వారం మెనూలో మార్పు ఉంటుందని విద్యార్థులు ఏ భోజనాన్ని అయితే ఇష్టపడి తింటారో దానినే విద్యార్థులకు వండి పెట్టాలన్నారు. విద్యార్థులంతా జగన్ అన్న గోరు ముద్ద మధ్యాహ్న భోజన పథకంలో భోజనాన్ని ఇష్టంగా తినేలా నాణ్యమైన, రుచికరమైన భోజనం వండి పెట్టాలని స్కూల్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట సిఆర్‌పి మల్లీశ్వర్ రెడ్డి, స్కూల్ హెడ్ మాస్టర్ సుజాత,ఉపాధ్యా యులు తదితరులున్నారు.

భోజనం పరిశీలిస్తున్న ఎంఇఒ దిలీప్‌కుమార్